# అపోహ



గంజాం పురుషోత్తమాచార్యులు

లోపలికి పీక్కుపోయిన జాలిగొలిపే కళ్ళు, మాసిపోయి, అక్కడక్కడా చిరిగిన బనియను, తైలసంస్కారంలేక ఎండిపోయిన జుట్టు, మాసిన గడ్డం, ముడుతలుపడి చిక్కి, శల్యమైపోయిన శరీరము, అక్కడక్కడా అతుకులువేసి కట్టిన పంచె, ఎండిన పెదవులతో, "అయ్యా! అయ్యా!" అంటున్న ఆ వ్యక్తి కళ్ళు మూసినా, తెరిచినా కనబడుతూ, తనకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాడు.

చేతులు రెండూ ముఖానికి అడ్డం పెట్టుకొని, కుర్చీలో కూర్చొనివున్నాను. ఆ మధ్యాహ్నం కాలేజీకి వెళ్లేటప్పుడు జరిగిన సంఘటన మరిచిపోదామన్నా, మరపురాకుండా వుంది. ఆ ఆలోచనతో మనస్సు క్షోభించిపోతోంది—ఏంటో యింత చిన్న విషయం గూడ తన కెంతో బాధ కలిగిస్తోంది. పాపం ఆ వ్యక్తి ఎవరో, ఏంపని చేస్తుంటాడో, చాలా బీదవాడులాగున్నాడు! లేకపోతే......బస్సులో ఒలికి పోయిన పొంబారును మళ్ళీ ఆ డబ్బాలోకి ఎత్తు

—42 వ పేజీ చూడండి

## డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీ ద్వారా డిప్లొమా పొందండి. ప్రాక్టీస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN
HOMOEOPATHIC
COLLEGE
(APW) JULLUNDUR CITY

## శ్రీ బాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలింపబడిన సొమ్ము, విడిపోయిన భార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు 2.

# అహింస

26-వ పేజీ తరువాయి

కుంటాడా?......తను...... తనను......ఏం చేసినా పాపం......లేదు......అతను, "అయ్యా.......... అయ్యా......జాగ్రత్త! అంటూ అతనివైపు చూస్తుండగానే తను కిటికీవెంబడి సీట్లోంచిలేచి, అప్పటికే ఇవతలికి రాబోతున్నాడు. అలా వస్తూండగానే అక్కడ పెట్టివున్న అతని డబ్బానుచూసి, దానిమీద కాలు పడకుండా కాలు యిలా పైకెత్తి అవతలికి వెళ్ళబోయాడు. కాని, తన ప్యాంటు చివర అవతలే గంజిపెట్టివుందేమో, డబ్బాపైన కట్టివున్న తీగకు గట్టిగా పట్టుకొని, దానిని నిర్దాక్షిణ్యంగా తోసి వేసింది. అతను కింద ఒలికిపోతున్న సాంబారును చూచి, గబుక్కున వంగి, దాన్ని ఎత్తుకుంటున్నాడు. తను అలాగే నిశ్చేష్టుడై నిలబడివున్నాడు......

అతను తలఎత్తి, తనవైపు ఒక్కసారి చూశాడు. అబ్బ......ఆచూపు......ఆచూపు......తన హృదయాన్ని కదలించివేసింది......తన కళ్ళు చెమ్మగిల్లాయి. వళ్ళంతా చెమటలు పోశాయి. కాళ్ళూ, చేతులు గగుర్పొడిచాయి. బస్సులోని వాళ్ళంతా పోతే పోయిందిలే! ఇంకేం ఎత్తుకుంటావు. అనలా డబ్బాలో పోసికొనిరావటం ఏంటి. ఇంత రద్దీగా వున్న బస్సులో ఎక్కితే సరిపోదూ మరి అంటూ, అతన్ని సాధించటం మొదలుపెట్టారు....కఠిన హృదయులు......

తనకు చాలా బాధ అనిపించింది. తనచేయి అప్రయత్నంగా జేబులో కెళ్ళింది. పెళపెళలాడే రూపాయినోటు చేయికి తగిలింది. దానిని పైకి తియబోయాడు.

ఇంతలో కండక్టరు 'మీరు దిగండిసార్! టైం అయిపోతోంది' అన్నాడు. తను మారు మాటాడకుండా భారంగా అడుగులు వేసుకుంటూ దిగిపోయాడు. జేబులో రూపాయినోటు జేబులోనే వుండిపోయింది. గబగబా కాలేజీ దోవ పట్టాడు. తన మనస్సంతా వాడిమీదే వుంది. పరధ్యానంగా క్లాసులో లెక్చరరు పాఠం బిగిన్ చేసినా, ఆయన అనుమతి కెదురు చూడకుండా నేరుగా క్లాసులో కెళ్ళాడు. లెక్చరరు బోర్డుమీద ఏదో వ్రాస్తుండటంవల్ల తనను గమనించలేదు. స్టూడెంట్స్ మాత్రం తనవైపు అదోవిధంగా చూచారు. తను నెమ్మదిగావెళ్ళి, సెకండు బెంచిలో కూర్చున్నాడు. స్టూడెంట్సు గుసగుసలతో హాలంతా ప్రతిధ్వనిస్తోంది. లెక్చరరు 'సైలెన్స్' అంటూ డస్టర్‌తో టేబిల్‌మీద కొట్టాడు. ఆ క్లాసు ఎలాగో గడిచి పోయింది.

కాలేజి వదిలిపెట్టగానే, యాంత్రికంగాయింటికి వచ్చేశాడు. తన గదిలో పుస్తకాలుపెట్టి మామూలు పనులన్నీ పరధ్యానంగానే చేసుకుపోయాడు.

అనలా బస్సులో ఒక్కరు కూడ తన వాక్కు మాత్రైనా అనలేదు. అందరూ యింకా అతన్నే ఆడిపోశారు. వాళ్ళు తన పక్కాడే నిలదీసి, గట్టిగా వాలుగు చీవాట్లు పెట్టినట్లయితే తన కిప్పుడీ మనస్తాపం వుండేదిగాదు......

తలెత్తి చూశాడు. ఎదురుగా ఆ ఏడు ఎగ్జిబిషన్‌లో కొన్న బుద్ధభగవానుని విగ్రహం కనిపించింది. తెల్లగా, ప్రశాంతంగా, బుద్ధభగవానుడు కూర్చొని వున్నాడు. బుద్ధ భగవానుడు...... అహింసాజ్యోతి......"అహింసా పరమోధర్మః" అని దేశ దేశాలకూ చాటిచెప్పినమహనీయుడు. అహింస....హింస అంటే ప్రాణుల్ని చంపటమేకాదు. ఏ ప్రాణి కయినా శారీరకంగాగాని, మానసికంగాగాని కష్టపెట్టటం కూడ హింసే అవుతుంది. ఇప్పుడు తను చేసింది అక్షరాల హింసే. ముమ్మాటికీ హింసే. అతనిని, అతని కుటుంబాన్ని కష్టపెట్టాడు. వారి నోటిదగ్గర ఆహారాన్ని నిర్దాక్షిణ్యంగా త్రోసివేశాడు. ఈ బుద్ధభగవానుడు జన్మించిన పవిత్ర భారత దేశంలో పుట్టిన తను యింత దుర్మార్గమైన పని చేశాడు. తన కా మహానుభావుని ఎదురుగా కూర్చొండే అర్హత కూడ లేదు. అనుకుంటూ కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు......

....................

ఈ పాపానికి ప్రాయశ్చిత్తం లేదా?...... ఈ మనస్సంక్షోభానికి నిష్కృతి లేదా?....... లేదు.......లేదు......లేదు.....నువ్విలా కొంతకాలం ఈ శిక్ష ననుభవించవలసిందే......అనుభవించవలసిందే అని దిక్కులన్నీ ప్రతిధ్వనించాయి. రామ్మూర్తి చెవులు మూసికొని వణికిపోతూ, కింద కూలబడ్డాడు. ఏ మూలనుండో "వుంది" ప్రాయశ్చిత్తం వుంది, లేకేం! అన్నది ఒక కంఠం. ఎక్కడవుంది..... లేదు......అని మిగతా కంఠాలన్నీ ఎదురు వాదన ప్రారంభించాయి. "రామ్మూర్తీ! భయపడకు! నువ్వు రోజూ అదే రూటులో వెళ్ళుతుంటావుకదా రేపు నడిచివెళ్ళు. బజారులో ఎక్కడైనా ఆ వ్యక్తి కనిపించవచ్చు. అతని దగ్గరికివెళ్ళి క్షమార్పణ చెప్పుకాని ఒకటో రెండో రూపాయ లిచ్చెయ్.... ఆ వ్యక్తి కనిపిస్తాడని నమ్మకమేంటి? అని మిగతా కంఠాలన్నీ ఒక్కసారే ప్రశ్నించాయి. 'నమ్మకమే ముంది. సామాన్యంగా కనిపించవచ్చు. రేపు కాకపోతే ఎల్లుండి కనిపిస్తాడు. అతడు కనిపించేవరకూ ప్రయత్నించు రామ్మూర్తీ ప్రయత్నించు.....మరొక కంఠం వికటాట్టహాసం చేస్తూ, అతను కనిపించే లోపల నువ్వు శిక్ష అనుభవించటమే పూర్తి అవుతుంది. ఆ మాటలను మధ్యలోనే త్రుంచివేస్తూ, "ప్రయత్నం చెయ్, ప్రయత్నం చెయ్" అంటూ మొదటి కంఠం సెలవు తీసికొంది. మిగతా కంఠాలన్నీ ఒక్కసారి వికటాట్టహాసం చేశాయి.

రామ్మూర్తి పరితాపం యింకా ఎక్కువైంది. ఆ రాత్రంతా అలాగే ఆలోచించుకుంటూ, ఎప్పుడో వేకువజామున కొద్దిగా కన్ను కురికాడు. మరు రోజు ఏడుగంటలకు కాని లేవలేదు.

రోజూటికంటే త్వరగా భోజనంచేసి నడిచే కాలేజీకి బయలుదేరాడు. కాని, దోవలో అతను కనపడలేదు.

* * *



ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

నాలుగు రోజులు గడిచిపోయాయి. ఆరోజు 7—30. బస్సులో కాలేజీకి వెళుతున్నాడు. కాని కూడలి దగ్గర మెల్లగా బస్సు పోతోంది. దూరంగా ఒక వ్యక్తి కనపడ్డాడు. తను అతన్ని చూడగానే గుర్తు పట్టగలిగాడు. గబగబా బస్సు ఫుట్‌బోర్డు మీద నిలుచున్నాడు. సమయం చూసి మెల్లగా దిగేశాడు. త్వర త్వరగా కాలిబాట మీదుగా అడుగులు వేశాడు. మధ్యలో వున్న జనంలో నిలబడి నాలుగు వైపులా పరికించాడు. సరోజినిరోడ్డు వైపుకు గబగబా వెళ్ళాడు. కొంతదూరం వెళ్ళేసరికి ముందున్న వ్యక్తి చాలా త్వర త్వరగా ఏవేవో గొందుల్లోనుంచి వెళుతున్నాడు. తన కా ప్రాంతాలన్నీ పూర్తి కొత్తగా కన్పించాయి. తను గూడ అతన్ని అనుసరించే వెళుతున్నాడు. త్వరగా నడిచినా అతన్ని అందుకోలేకపోతున్నాడు. పిలుద్దామంటే పేరు తెలియదాయె! పిలిచినా అతనికేమని చెప్పటం వెంబడించి వెళ్ళి ఏదో ఒకటి చెప్పొచ్చులే అని ఆలోచించుకుంటూ, ముందుకు చూసేసరికి తను చాలా వెనుకబడిపోయాడని సంగతి జ్ఞప్తికివచ్చి, త్వరగా అడుగులు వేయసాగాడు.

ఆ ముందటి వ్యక్తి ఒక పూరిపాక దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. తనుగూడా ఆ పాకను సమీపిస్తూ, అక్కడవున్న కుండలూ, అవీ చూసి అది కల్లు, సారాయి మొదలైనవి అమ్మే దుకాణమై వుంటుందని గ్రహించాడు.

ఇంతలో ఆ వ్యక్తి ఒక ముంతను తీసికొని పోతుండగా దుకాణదారుడు అతని చేతిలో ముంతను పీక్కున్నాడు. ఆ వ్యక్తి దుకాణదారుని వెంట వెళ్ళి బతిమాలాడు. అలా కొంతసేపటికి ఇద్దరూ పెద్దగా అరుచుకుంటూ, కొట్లాడుకోసాగారు. తను అలాగే నిశ్చేష్టుడై చూస్తూ, నిలబడిపోయాడు.

వీళ్ళ అరుపులు విని, లోపల గుడిసెలో వున్నారు కాబోలు కొంతమంది గబగబా బయటికి వచ్చారు. వాళ్ళంతా తూలుతూ వున్నారు. కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. వాళ్ళందరూ కలసి దుకాణదారుని, అతనిని, కొంతవరకు, అసలు విషయం అడిగారు. వాళ్ళు కొంత ఉద్రేకంతో, కొంత తెలుగులోనూ చెప్పారు. నేను మాత్రం మీకంతా తెలుగులోనే చెప్పేస్తాను.

ఆ దుకాణదారునివద్ద యితను రోజూ త్రాగుతూ వుంటాడనీ, యిప్పటికే చాలా అప్పు పడ్డాడనీ, సెలవు లేవని రోజులు గడుపుతున్నాడనీ ఈరోజు యివ్వకపోతే సారాయి యివ్వననేసరికి తనమీద తగవు కొస్తున్నాడనీ, ఆ దుకాణదారుడు వివరించాడు. తనకు దూరపు బంధువైనందున, తలకు మించి అప్పులు చేయకుండా యింక డబ్బు వుంటే త్రాగు, లేకపోతే వూరుకో. యిప్పటివరకూ చేసిన అప్పు తీర్చకపోయినా ఫర్వాలే"దని చాలా రోజులనుంచి చెపుతున్నా, వినక రోజూవచ్చి గోలచేసి త్రాగి పోతున్నాడని చెప్పాడు.

అక్కడ వాళ్ళంతా కలిసి, అతనిని తిట్టసాగారు. కొంతసేపటికి అతను వారికి కూడా ఎదురు తిరగటంవల్ల వాళ్ళు తన్నబోయేసరికి దుకాణదారుడు, వాళ్ళను వారించాడు.

ఇంతలో ఎదురుగావున్న గుడిసెలోనుంచి ఒక స్త్రీ ఏడుస్తూవచ్చి, తన భర్త నేమీ చెయ్యవద్దని వాళ్ళను బతిమాలుకొంది.

అతను ఆమె దగ్గరికివెళ్ళి, "ఈ కల్లుకొట్లో పిడుగులు కట్టిపెట్టి తాళా లిచ్చెయ్య" అన్నాడు.

"ఎందుకు మల్లా తాగటానికేగా. నా పెట్టెలో అసలు పైసలే లేవు."

"ఎందుకులేవు? నిన్న మీ అయ్యిచ్చాడుగా. ఇచ్చాడులే?"

"......................................"

"ఇయ్యివే ఇయ్యి"

"నేను ఇయ్యను."

"ఇయ్యవూ?" అంటూ గబగబా వెళ్ళి, ఆమె గొంతు పట్టుకున్నాడు. పక్కనున్నవాళ్ళంతా కలిసి అతని చేతులు తప్పించి, యివతలికి లాగుతున్నారు. భార్యను ఏవో బండబూతులు తిట్టుకొంటూ తిడుతున్నాడు అరోజు బస్సులో......అతనేనా?......ఇతను! ఇతనికి ద్రోహం చేశాననేనా తన్నినన్నాళ్ళు బాధపడింది? అవును. అతనే ఇతను. తన కళ్ళు తనను మోసం చేయలేవు. తనా రోజు రూపాయి నోటిచ్చివుంటే ఆ రూపాయి నోటుకూడా ఏ కల్లు దుకాణదారునికో ముట్టివుండేది. తనివ్వకపోవటమే మంచిదయింది.

అతని చేతులను అంతా కలిసి గట్టిగా పట్టుకొన్నారు. భార్య ఎదురుగా నిల్చొనివుంది. ఆమె కళ్ళు తుడుచుకొంటూ, "ఏపనిపాటల్లాడనో తిరుగుతుంటాడయ్యా! నిన్న పొద్దుగాలనుంచి యింటికే రాలేదు." అంటోంది.

"నోరు ముయ్యే. నీ నా యింకేమనుగాడిఎంట సినిమా కెళ్ళలే. వాడు పచ్చనూల రెయిక కొనిస్తే తొడుక్కోలే. దొంగముండా!" అంటూ తన ఎడం కాలితో ఆమెను గట్టిగా తన్నాడు. ఆమె కుప్పలాగా నేలమీద పడింది.

తనింక అక్కడ నిలవలేకపోయాడు. గబగబా దగ్గరగా అగుపించిన రోడ్డుగుండా బయలుదేరాడు. అంతవరకూ ఆమెమీద కొంత జాలి గలిగిందికాని, చివరలో అతనన్న మాటలవల్ల ఆ జాలి గూడ హరించిపోయింది. ఇప్పుడు తన మనస్సు తేలిక పడింది. అతనినోటిదగ్గర ఆహారాన్ని పోగొట్టి, తగిన ప్రతిఫలాన్నివ్వలేకపోయానని బాధ యిప్పుడు కలగటంలేదు......అనుకుంటూండగానే బస్సుస్టాపు దగ్గర నిలబడివున్న బస్సు కనిపించింది. గబగబా రోడ్డు క్రాస్‌చేసి, అప్పుడే కదిలిన బస్సులో ఎక్కాడు. బస్సులో ఎక్కువ మంది ప్రయాణీకులు లేకపోవటంవల్ల హాయిగ్గా తేలిగ్గా మున్నటి ట్రంకు రోడ్డుమీద దొర్లిపోతోంది. ★


ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!



# తరచుగా మూత్రవిసర్జన

తక్కురలోగాని, తక్కువ లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట నిక్కిరి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈ వ్యాధి, తన బంధంలో చిక్కినవారిని ఆరోజుకారోజు మృత్యువుకు అనన్నుని చేయును. ప్రథమదశలో శారీరక, మానసిక శ్రమలకు యిష్టగించకుండుట, పదములలో నొప్పి, దూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో ఈ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో వగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్ళనొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, వాచవుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యేర్పడ వచ్చును.

"పినస్ ఫారన్" మాత్రలు వాడి అనేక వేల మంది తమ బాధలనుండి నివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి. "పినస్ ఫారన్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్య విధానం ప్రకారం అమూల్య ఔషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహము, మూత్రంలో చక్కెర తగ్గి పలుమారు మూత్ర విసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలా భాగము నివారణ యగును. కొద్దిరోజులలోనే మీకు నగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "పినస్ ఫారన్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవింపవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యములేదు. నిరాహార ముతోనుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహార పదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినవారికి ఉచితముగా పంపబడును. 50 బిళ్ళల ఖరీదు రు. 6—75 న. పై. మాత్రమే. పోస్టేజి నిమిత్తం రు. 1—6 న. పై. అదనం. (ఒకేసారి రెండు) అంతకుపైగా సీసాలను తీసికొన్నచో పోస్టేజి ఉచితం,

(SELLING AGENTS)
Barrys Commercial Corporation
(A. P. W.)
27/A, Dhurumtollah Street
CALCUTTA - 13.